

## చేవెళ్ల ప్రాజెక్టును కెసీఆర్ రీడిజైనింగ్ పేరిట మార్చి
# మేడిగడ్డ, అన్నారం నిర్మాణం

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి ఆగస్టు 4 :** ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కెసీఆర్ రీడిజైనింగ్ పేరుతో మార్పులు చేసి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన మూడేళ్లల్లోనే మేడిగడ్డ కుంగడం, అన్నారం పగలడం జరిగింది ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయని ఆనాడు కెసీఆర్‌కు నిపుణులు నివేదిక అందించారు లక్ష కోట్లుపెట్టి కట్టిన కాళేశ్వరం కూలిపోవడంపై.. అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతామని ప్రజలకు ఆనాడు మాట ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 14.03.2023 న అపార అనుభవం ఉన్న పీసీ ఘోష్ చైర్మన్ గా జ్యుడీషియల్ ఎంక్వైరీ కమిషన్ నియమించాం 16 నెలల తరువాత జూలై 31 న 665 పేజీల నివేదికను పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి అందించింది నివేదిక సారాంశాన్ని తయారు చేసి కేబినెట్ కు అందించాలని ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశాం ఊరు మార్చి, పేరు మార్చి అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయింది పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ లో ఆమోదించాం రాబోయే రోజుల్లో అసెంబ్లీలో ఈ నివేదికను ప్రవేశపెట్టి అందరి అభిప్రాయాలను తీసుకుంటాం త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందరి అభిప్రాయాల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళుతుంది బీఆరెస్ కమిషన్ ఈ రిపోర్టును తప్పుపట్టడం సహజమే నివేదిక వారికి అనుకూలంగా ఉంటే ఒకలా.. లేకపోతే మరోలా మాట్లాడటం వారికి అలవాటే కమిషన్ నివేదికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేదు ఇది ఇండిపెండెంట్ జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదిక నివేదిక సారాంశం, అందరి సూచనల ప్రకారమే చర్యలు ఉంటాయి రాజకీయ కక్ష పూరిత చర్యలకు పాల్పడం నివేదికపై అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళతాం

# కాంగ్రెస్‌లోకి కొండబాల

## కండువా కప్పి ఆహ్వానించిన పీసీసీ చీఫ్,డిప్యూటీ సీఎం
## కొండబాల రాకతో కాంగ్రెస్ పుంజుకుంటుందన్న భట్టి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5:** కొండబాలది దశాబ్దాల ప్రజా జీవితం ప్రజల అవసరాలు తీర్చేందుకు చేయి చేయి కలిపి పని చేద్దాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యేగా, టిడిపి జిల్లా అధ్యక్షునిగా సర్పంచి స్థాయి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేగా దశాబ్దాల కాలాలపాటు రాజకీయ అనుభవం కలిగిన కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించు కోవడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను అరే డిప్యూటీ సీఎం తెలిపారు. స్థానిక సంస్థలు, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా, టిఆర్ఎస్ హయాంలో కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనకు చట్టసభలపై చక్కని అవగాహన ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అందరం కలిసి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలను ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్దామని అన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకొని తీర్చేందుకు చేయి చేయి కలిపి పని చేద్దామని డిప్యూటీ సీఎం అన్నారు. సొంత ఇంటికి వచ్చిన కొండబాలకు స్వాగతం: పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సొంత ఇంటికి తిరిగి వచ్చిన కొండబాల కోటేశ్వరరావుకు స్వాగతం తెలియజేస్తున్నానని, వారి చేరికతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న వాటిలో చేర్చుకుంటున్నట్టు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్లో చేరుతున్నాను: మాజీ ఎమ్మెల్యే,కొండ బాల కోటేశ్వరావు దేశ రాష్ట్ర రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆ పార్టీలో చేరుతున్నట్టు మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు ప్రకటించారు. సుదీర్ఘకాలంగా ఖమ్మం జిల్లాలో అనేక హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులతో సంబంధాలు కలిగి ఉన్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లా జనరల్ సెక్రెటరీ స్థాయి వరకు వెళ్లానని, కాంగ్రెస్ అభ్యర్థిగా సమితికి సైతం పోటీ చేశానని కొండబాల తెలిపారు. ఈ దేశంలో పేద ప్రజల కోసం పని చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ ఏ అన్నారు, పేద ప్రజల కోసం పబ్లిక్ సెక్టార్ లో పరిశ్రమలను నెలకొల్పిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకి దక్కింది అన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం పండిట్ జవహర్లాల్ నెహ్రూ గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అమెరికా ప్రభుత్వం లో పనిచేస్తున్న డే ను భారతదేశానికి రప్పించి గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేశారని కొండబాల గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు, ఈ దేశాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగ పడతాయి ఈ నేపథ్యంలో తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తన వంతు పాత్ర ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు కొండబాల ప్రకటించారు. తనతో పాటు ప్రస్తుతం కొంతమంది వచ్చారని రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కొండబాల తెలిపారు




# నవభూమి హైదరాబాద్

05 ఆగస్టు,2025 మంగళవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


## హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో
# భారీ వర్షాలు

- జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5 :** రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పుడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. విపత్తు సహాయక బృందాలు అందుబాటులో ఉండాలని తక్షణమే స్పందించాలని సీఎం ఆదేశించారు



## నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలి

3

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

# మైనారిటీ సంక్షేమ సంఘం
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాకూబ్ పాషా

**హైదరాబాద్ ఆగస్టు 4 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల అబుల్ కలాం అజాద్



# ఖాజాగూడలో పిడుగుపాటు

- మంటలు చెలరేగి కాలిపోయిన తాటిచెట్టు

- భారీ శబ్దంతో జనం భయాందోళనలు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 4:** గచ్చిబౌలి ప్రాంతంలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఖాజాగూడ వద్ద ల్యాంకో హిల్స్ సమీపంలో సోమవారం సాయంత్రం తాటి చెట్టుపై పిడుగు పడింది. పిడుగు పాటుతో వెలువడిన అతి ఉష్ణం వల్ల మంటలు చెలరేగడంతో తాటి మట్టలు కాలిపోయాయి. సోమవారం సాయంత్రం భారీ వర్షం కురవగా ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులు మొదలయ్యాయి. సాయంత్రం 5 గంటల సమయంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల ఖాజాగూడలోని ల్యాంకో హిల్స్ సర్కిల్ హెచ్.పి. పెట్రోల్ బంక్ ఎదురుగా తాటి చెట్టుపై ఉరుములు మెరుపులు, భారీ శబ్దంతో పిడుగు పడింది. రోడ్డు పక్కనే ఉన్న తాటిచెట్టుపై ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు పడడంతో జనం భయాందోళనలతో పరుగులు తీశారు. అదృష్టవశాత్తు ఎలాంటి నష్టం జరగకపోవడం గమనార్హం

## రూ.70 లక్షల వ్యయంతో బ్యాంక్ కాలనీలో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ ట్రేన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించే విధంగా మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు దగ్గరుండి పర్యవేక్షించాలనిఆదేశించడం.జరిగింది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ రామాంజనేయులు,ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ ,గడ్డ బాలు, బంటి గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గఫూర్, శ్రీనివాస్, సందీప్,రమేష్ ,మనోజ్,మొదలగువారు పాల్గొన్నారు

## నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య సమావేశం

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** ఈ నెల 5,ఉదయం 11.00 గంటలకు గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమెల్సీ శంభిపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య సమావేశం. ఈ సమావేశానికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కార్పొరేషన్, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళానాయకురాళ్ళు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

# నిరంతర సాధనతోనే పరిపూర్ణత సాధ్యం

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి
- 'డ్యూటీ మీట్‌లో సత్తా చాటిన సైబరాబాద్ పోలీసులు'
- వివిధ విభాగాలలో మొత్తం 17 పతకాల కైవసం






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 4:** వరంగల్ లో ఇటీవల ముగిసిన తెలంగాణ రాష్ట్ర 2వ పోలీస్ డ్యూటీ మీట్-2025లో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ బృందం అద్వితీయ ప్రతిభ కనబరిచింది. ఈ పోటీలలో సైబరాబాద్ పోలీసులు మొత్తం 17 పతకాలను సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా విజేతలు, కోచ్ లు, పోటీలలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ డా.గజరావ్ భూపాల్ సోమవారం సైబరాబాద్ కమీషనరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు వరంగల్ లో జరిగిన ఈ డ్యూటీ మీట్ లో సైబరాబాద్ కమీషనరేట్ పోలీసుల బృందం అత్యుత్తమ వృత్తి నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించింది. ఫోరెన్సిక్స్, లా, సైబర్ అవగాహన, విధ్వంస నిరోధక చర్యలు, డాగ్ స్క్వాడ్, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ వంటి వివిధ విభాగాలలో మొత్తం 6 స్వర్ణ, 7 రజత, 4 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ నిరంతర సాధనతోనే ఏ రంగంలోనైనా పరిపూర్ణత సాధ్యమవుతుందని ఉన్నారు. పోలీసులు తమ విధులను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నప్పుడే వారి నిజమైన నైపుణ్యాలను ప్రదర్శించగలరని తెలిపారు. ఆరోగ్యకరమైన పోటీ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. అనంతరం విజేతలకు సీపీ అవినాష్ మహంతి పతకాలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ అభినందన సభలో క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, క్రైమ్స్-1 అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, అడ్మిన్ అడిషనల్ డీసీపీ రవిచందన్ రెడ్డి, సీటీసీ అడిషనల్ డీసీపీ పూర్ణ చందర్, సీఎస్డబ్ల్యూ అడిషనల్ డీసీపీ హనుమంతరావు, సీటీసీ ఏసీపీ గంగారాం, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడిన దొంగ అరెస్ట్

- బంగారం, వెండి వస్తువులు, స్కూటీ స్వాధీనం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 4:** దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగ వద్ద నుండి ఒక స్కూటీ, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డిఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లా, వలసపాకల కరప మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి గణపతి రావు (40) మియాపూర్ లోని ఎంఏ నగర్ లో నివసిస్తున్నాడు. జూలై 23వ తేదీన మదీనగూడలో ఉంటున్న ఎలక్ట్రీషియన్ మైలగాని రవి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. ఇంటి డాక్యుమెంట్లు, యమహా బైక్ ఎత్తుకెళ్లాడు. దీప్తిశ్రీ నగర్ లోని దత్త నారాయణ పీఠంలో చోరీకి పాల్పడి బంగారం ఆభరణాలు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్ కేసు నమోదు చేసి చేపట్టారు. డిఐ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో క్రైమ్ సిబ్బంది దొంగను పట్టుకుని చోరీ సొత్తును



స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మేడిశెట్టి గణపతి రావును సోమవారం రిమాండుకు తరలించారు.

# ఉప్పల్ మాలబస్తీ అభివృద్ధికి రూ.కోటి 22 లక్షల నిధులు మంజూరు

- కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితా పరమేశ్వర్

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ మాల బస్తీ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.32 లక్షలు,ఎస్సీ,ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ మాల బస్తి కమ్యూనిటీ హాల్ మరియు గ్రేవీ యార్డ్ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో



ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు,సంజీవ,వెంకటేష్, రవి, నవీన్, శేఖర్, బాబురావు, రమేష్, హరిబాబు, బాల్‌రాజ్, నర్సింగరావు, పద్మారావు, రాజు,పద్మారావు,బాలు, సంతోష్,శ్రీనివాస్,నరేష్, ప్రభు, వర్ధన్, సుమన్, భాబి, ఎన్ఎఫ్ సి రాజు కుమార్,హరి కృష్ణ,కృష్ణ, యాదయ్య ,ప్రభాకర్, ప్రశాంత్, భాను, మురళి, అభిలాష్,కన్నయ్య,పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి విశేష సేవలు అందించిన సర్వే అధికారికి హైదరాబాద్ జిల్లా యంత్రాంగం ప్రశంసలు



**ఖైరతాబాద్ ఆగస్టు 04 (నవభూమి ప్రతినిధి)-** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన దాసరి ఐ.ఏ.ఎస్.ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (.ఐ ఆర్ సి ఎస్ ) హైదరాబాద్ జిల్లా శాఖకు విశేష కృషి చేసినందుకు గాను జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి శ్రీ. వులుగుండ శ్రీరామ్ గారిని ఈరోజు సన్మానించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు, శ్రీ. శ్రీరామ్ . ఐ ఆర్ సి ఎస్ కోసం 10 మంది పాట్రన్(మహా రాజా పోషకులు) సభ్యత్వాలు, 4 మంది వైస్-పాట్రన్ సభ్యత్వాలు 7 జీవితకాల సభ్యత్వాలను నమోదుచేయించి,జిల్లాఅధికారులందరిలోనూ ఈ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచారు. అంతేకాకుండా, ఆయన జులై 23, 2025న విజయవంతంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, సామాజిక సంక్షేమం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు.సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన దాసరి శ్రీరామ్ చొరవను ప్రశంసించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని అధికారులు అందరూ కూడా ఐఆర్‌సిఎస్ కు హైదరాబాద్‌లో గవర్నర్ నిర్దేశించిన 3000 సభ్యత్వాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఈ విషయంలో హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ శ్రీ. మామిడి భీమ్ రెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్ . డి ఆర్ ఓ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ చొరవ హైదరాబాద్ జిల్లా యంత్రాంగం సమాజ సంక్షేమం పట్ల నిబద్ధతను మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గొప్ప కార్యకలాపాలకు దాని బలమైన మద్దతును తెలియజేస్తుంది

## డ్రైనేజీ పనుల ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ?44 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవానికి మంత్రి వివేక్ , మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో కలిసి నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి అజారుద్దీన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







# జేఎన్‌టీయూలో పరీక్షల విభాగంపై విద్యార్థుల ఆగ్రహం

### ■ ఫలితాల్లో అవకతవకలపై సమగ్ర విచారణకు డిమాండ్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి ఆగస్టు 4 :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) పరీక్షల విభాగంపై వస్తున్న అవకతవకల ఆరోపణలపై విద్యార్థుల రక్షణ వేదిక (స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం) ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం ఉపకులపతి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన విద్యార్థి నాయకులు, నాన్ కన్వెన్షనల్ సోర్స్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టుల ఫలితాలపై ఉన్నత స్థాయి కమిటీతో నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం తరచూ వివాదాల్లో మునిగిపోతుండటం ఆందోళనకరమని విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, బూర్ల సాయి తనుజ్ కుమార్ విమర్శించారు. పరీక్షల మూల్యాంకనంపై విద్యార్థుల్లో విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని, విభాగాన్ని పటిష్టం చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉపకులపతి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణ మోహన్ రావుకు తక్షణ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నాన్ కన్వెన్షనల్ సోర్స్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ ఫలితాల్లోని అవకతవకలు, వన్-టైమ్ ఛాన్స్ ఫలితాల జాప్యంపై సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా సూచించారు.

**విద్యార్థుల ప్రధాన డిమాండ్లు**

జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ విద్యార్థుల విషయంలో నాన్ కన్వెన్షనల్ సోర్స్ ఆఫ్ ఎనర్జీ సబ్జెక్టులో 22 మందిని అకారణంగా ఫెయిల్ చేశారన్న ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు. భోజిరెడ్డి ఇంజినీరింగ్ మహిళా కళాశాల విద్యార్థుల విషయంలో నాలుగో సంవత్సరం, రెండో సెమిస్టర్ ఫలితాల్లో రావాల్సిన మార్కులు రాలేదన్న అంశంపై దర్యాప్తు జరపాలన్నారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు విషయంలో మూల్యాంకన అధికారి మాత్రమే కాకుండా అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పాత్రపైనా విచారణ చేపట్టాలని కోరారు. వన్ టైమ్ ఛాన్స్ ఫలితాల విషయంలో అవకతవకలపై ఉన్నత స్థాయి కమిటీతో దర్యాప్తు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి సిద్ధార్థ, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, ఆనంద్, జయరాం, సంతోష్, నితిన్ కుమార్, సంగెం సిరి, జవ్వాజి దిలీప్ తదితరులు పాల్గొన్నారు. పరీక్షల విభాగంపై నమ్మకం పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు.

# నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలి

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివసరెడ్డి






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 4 :** సోమవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణ తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం

### ■ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 4 :** 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి- రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.

# శాతవాహన నగర్‌లో గృహప్రవేశ వేడుక

### హాజరైన వడ్డేపల్లి బీజేపీ నేత రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4 :** శాతవాహన నగర్ రామ్కి ఫల్స్ విల్లాస్‌లో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. మిత్రుడు ఎల్.రాజా ఆహ్వానం మేరకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తీర్థప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా రాజా కుటుంబాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేడుకలో పాల్గొన్న మిత్రులు, పరిచయస్తులను ఆప్యాయంగా పలకరించారు.

# వివేకానంద నగర్‌లో రూ.65.40 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి ఆగస్టు 4 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) ఆధ్వర్యంలో కూక ట్‌పల్లి సర్కిల్ 24 పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. వివేకానంద నగర్ కాలనీలోని పలు వీధుల్లో రూ.65.40 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, నాణ్యమైన రోడ్ల నిర్మాణం ద్వారా కాలనీ వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రోజా, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జార్కండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కుమారుడు ప్రస్తుత సీఎం హేమంత్ సోరెన్‌ను ఫోన్‌లో పరామర్శించిన కేసీఆర్



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5 : తెలంగాణ ఉద్యమ సందర్భంగా శిబూ సోరెన్ తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని హేమంత్ సోరెన్ తో పంచుకున్న కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి శిబూ సోరెన్ అందించిన అపూర్వ సహకారాన్ని ఎప్పట

# కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో ఓమ్ కాషాయ జండా ఆవిష్కరణ

- గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం
- 27న వినాయక చవితి వేడుకలు ప్రారంభం
- నవరాత్రి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కట్టా పిలుపు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4 :** కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్యగ్రౌండ్‌లో గణేష్ మండపం వద్ద శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓమ్ కాషాయ జండా ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కట్టా నరసింగరావు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను రమ్యగ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. ఈ ఏడాది వినాయక చవితి ఈ నెల 27న జరగనున్నదని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 6 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలకు, సాయంత్రం 7 గంటలకు మావుటూరు షణ్ముఖ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, అనంతరం దాతల సహాయంతో భక్తులకు ప్రసాద వితరణ చేస్తామని చెప్పారు. రాత్రి 8 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5న అన్నదాతల సహకారంతో అన్నసమారాధన, బొజ్జ గణపయ్య లడ్డు వేలంపాట ఉంటుందని, 6న నిమజ్జన కార్యక్రమం జరగనుందని పేర్కొన్నారు. ప్రజలను అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యేలా నవరాత్రి వేడుకలను విజయ వంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి లక్ష్మీ నారాయణ, జేఎస్ నారాయణరావు, అయినంపూడి శివ సత్యనారాయణ, షేక్ సత్తార్, యలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, గోనెల దొరబాబు, రెడ్డి మురళి, కొత్రపాటి కిషోర్ పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో పార్కుల అభివృద్ధిని అడ్డుకుంటున్న భూకబ్ధదారులు

- భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- కోర్టు ఆర్డర్ లేకపోయినా కేవలం సర్వే నెంబర్ వేసి కోర్టు పేరు చెబుతూ బెదిరింపులకు పాల్పడుతున్న కబ్జాదారులు
- ప్రభుత్వం ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 4:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట జీవ్ గృహకల్ప పరిస్థితి. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో 1779 కుటుంబాలలో సుమారు 5000 మంది జీవనం కొనసాగిస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్వే నెంబర్ 348/1 ప్రభుత్వ భూమిలో 104 బ్లాకులు నిర్మించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు అందించాలని లక్ష్యంతో 104 బ్లాక్ లకు బదులు 54 బ్లాక్లో నిర్మించి 1779 నిరుపేద కుటుంబాలకు సుమారు 27.49 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. వాటిలో 54 బ్లాక్లో నిర్మించగా మిగతా భూమిని పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్, మజీదు, గుడి, బడికి కొంత స్థలం కేటాయించారు. కాగా మిగిలిన ఖాళీ స్థలాలపై భూకబ్జాదారుల కన్ను పడి కొందరు రాత్రికి రాత్రి రూమ్లు నిర్మించుకోక మరికొందరు రాత్రికి రాత్రే డబ్బాలు ఏర్పాటు చేసుకొని భూకబ్జాలకు పాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్నారు. ఖాళీ స్థలాలను రక్షించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంతో పార్కుల చుట్టూ ప్రహరి గోడలు నిర్మిస్తూ ప్రభుత్వ స్థలాలను కాపాడుతున్న ప్రభుత్వం ఆదేశాలను కొందరు భూకబ్జాదారులకు వత్తాసు పలుకు కబ్జాలను తొలగించకుండా పార్కుల అభివృద్ధి పనులు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపణలు వెలవెత్తుతున్నాయి. మరి ఇంత జరుగుతున్న ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదనేది స్థానికుల ఆరోపణ చేస్తున్నారు.

# తప్పు మొత్తం కేసీఆర్‌దే.. :మంత్రి ఉత్తమ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5 :** మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు. రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. డిజైన్ మార్చారు.. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని గతంలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందన్నారు. కానీ బీఆర్ఎస్) అధికారంలోకి వచ్చి స్థలాన్ని మార్చిందన్నారు. 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారని పేర్కొన్నారు. కానీ కేసీఆం సీఎం అయ్యాక ఇష్టానుసారం డిజైన్లు మార్చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణం అన్నీ కేసీఆరే చేశారని స్పష్టం చేశారు. అప్పుడు సీఎం, నీటిపారుదల మంత్రి రెండు ఆయనే అని తెలిపారు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్ జరిగిందని, 2019లో పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

విచారణలో ఏం ఉంది.. రాజకీయాల అంశాలతో సంబంధం లేకుండా పీసీ ఘోష్ కమిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. కమిషన్ 605 పేజీలతో కూడిన రిపోర్ట్‌ను ప్రభుత్వానికి ఇచ్చిందని చెప్పారు. రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసినట్లు పేర్కొన్నారు. నివేదికను 25 పేజీలకు కుదించి కమిటీ క్లుప్తంగా అందించిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో అనేక లోపాలున్నాయని కూడా చెప్పిందని స్పష్టం చేశారు. డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని స్పష్టం చేసిందని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# కేపీహెచ్‌బీలో గృహప్రవేశానికి బండి రమేష్ హాజరు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4 :** కేపీహెచ్‌బీ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు ఎల్.రాజా నివాసంలో నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, రమేష్, శివా, చౌదరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడ చెరువు మురికి నీరు శుద్ధి కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్ విజ్ఞప్తి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ఉన్న సఫిల్ గూడ చెరువు లో కలుస్తున్న మురికి నీటిని శుద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ లేక్స్ అడిషనల్ కమిషనర్ జ్యోతి ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాపలు సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు నందు యాదవ్, మహేష్ ముదిరాజ్, మాధవ్ యాదవ్, నర్సింహా, వెంకటేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు

# పోరాట యోధుడు శిబు సోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 4:** జార్కండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సీఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు

# వివేకానంద నగర్ డివిజన్‌లో రూ.1.49కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ హాజరైన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావులు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4 :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో జీహెచ్ఎంసి మంజూరుచేసిన రూ.1 కోటి 49 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన జరిగింది. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఈ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనుల్లో భాగంగా వివేకానంద నగర్ కాలనీలో రూ.46.20 లక్షలతో సిమెంట్ రోడ్లు, వినాయక పార్కులో రూ.19 లక్షలతో ఓపెన్ జిమ్, కమల ప్రసన్న నగర్ కాలనీ మరియు ఆల్విన్ కాలనీ ఫేస్-1లోని త్రీ టెంపుల్స్ వద్ద రూ.44.80 లక్షలతో సిమెంట్ రోడ్లు, పైప్ లైన్ రోడ్ హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి ఆల్విన్ కాలనీ రోడ్డు వరకు రూ.20 లక్షలతో బీటీ రోడ్ మరమ్మతులు, ఏఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రూ.19 లక్షలతో ఓపెన్ జిమ్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టేముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఏఎస్ రాజు నగర్ అధ్యక్షులు నర్సింహారావు, కమల ప్రసన్న నగర్ అధ్యక్షులు శేఖర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నిరాశ్రయుల గుర్తింపు, వృద్ధులకు కొత్త జీవితం

■ బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4 :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న నిరాశ్రయుల మరణాలు, వాటి ప్రభావంతో తలెత్తుతున్న శాంతి భద్రత సమస్యలను ఎదుర్కోవడమే లక్ష్యంగా బాలానగర్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు, బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ...వీధుల్లో నివసించే నిరాశ్రయులు, మానసిక వికలాంగులు, చెత్త ఏరుకునేవారు, తాగుబోతులను గుర్తించి వారి వేలిముద్రలు, ఫోటోలు సేకరిస్తున్నామని చెప్పారు. బంధువులు ఉన్న పక్షంలో వారిని పిలిచి కుటుంబ సభ్యులకే అప్పగిస్తామని, బంధువులు లేదా పరిరక్షకులు లేని వారిని పునరావాస కేంద్రాలు, పాత వయసు ఆశ్రమాలకు తరలిస్తున్నామని వివరించారు. మానసిక సమస్యలున్న వారికి అవసరమైన వైద్య చికిత్స అందించి, ఆ తర్వాత ఆశ్రయం కల్పించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా, పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థనా మందిరాలు, మతపరమైన ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేసి, అక్కడ భద్రతా చర్యలు బలోపేతం చేయాలని మంద్రాల కమిటీ సభ్యులకు సూచించారు. సీసీటీవీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, గేట్, లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా నిరాశ్రయుల సమస్యను తగ్గించి,వారికి కొత్త జీవితం కల్పించవచ్చని పోలీసులు నమ్ముతున్నారు

# ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సారెడ్డి శివారెడ్డికి డాక్టరేట్

■ డాక్టరేట్ రావడంపై ఉపకులపతి ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు, డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల హర్షం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 4:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం, అన్నారం గ్రామానికి చెందిన సారెడ్డి శివా రెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. కాగా సారెడ్డి శివా రెడ్డి మెషీన్ లెర్నింగ్ టెక్నిక్స్‌ను ఉపయోగించి లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా సాఫ్ట్‌వేర్ విశ్వసనీయతను మెరుగుపరచడం అనే అంశంపై డాక్టర్ సురేశ్ పబ్బోజు పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ థీసిస్‌ను సమర్పించిన అనంతరం నిర్వహించిన మూల్యాంకన ఇంటర్వ్యూలో ఆయన అర్హత సాధించారు. ఈ నెల 19వ తేదీన జరగనున్న 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకోనున్నారు. శివా రెడ్డికి డాక్టరేట్ రావడంపై జేఎన్‌టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, మిత్రబృందం కూడా తమ సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఝార్కండ్ మాజీ సీఎం, జేఎంఎం వ్యవస్థాపకుడు శిభు సోరెన్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 4:** ఆదివాసీ ప్రజల హక్కులు, సంక్షేమం కోసం జార్కండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం వారు పోరాడిన త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు అని గుర్తు చేసుకుంటూ ఝార్కండ్ ముఖ్యమంత్రి శ్రీ హేమంత్ సోరెన్‌కి, వారి కుటుంబ సభ్యులకు, వారి అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతవకలు అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ముందుంచిన ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 5:** ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక సారాంశాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన మంత్రి కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్లానింగ్ నుంచి నిర్మాణం, బ్యారేజ్ ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వరకు జరిగిన అవకతవకలు అక్రమాలకు ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యుడని ప్రస్తావించిన ఘోష్ నివేదిక కెసిఆర్ తో పాటు అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావును బాధ్యునిగా వేలెత్తి చూపిన కమిషన్. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని సూచించిన నిపుణుల కమిటీ నివేదిక ఉద్దేశపూర్వకంగా ఆ నివేదిక ను తొక్కి పెట్టారని తేల్చి చెప్పిన ఘోష్ రిపోర్ట్.

## తుర్కపల్లి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్ట్ 4:** మచ్చ బొల్లారంలోని తుర్కపల్లిలో పలు సమస్యలపై ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు ముఖ్యంగా కొన్ని రోజులుగా స్ట్రీట్ లైట్స్ వీధి దీపాలు వెలుగుడం లేదని డ్రింకింగ్ వాటర్ సరైన టైంలో రావడంలేదని బాక్స్ డ్రై న్ లో చెత్తాచెదారం నిండి ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మంద శోభన్ బాబు, మంద ఆనంద్ ,రమేష్ నాగు, దేవ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ సందులోకి వర్షం నీరు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి,)** ప్రగతి నగర్ వాటర్ సంపు లోకి వర్షపు నీరు వర్షపు నీరు వాటర్ సంపులోకి రోడ్డు మీద నుండి సంపు లోకి పోతున్నాయి వెంటనే అధికారులు స్పందించి వాటర్ సంపు చుట్టుముట్టు గోడ కట్టాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది నిన్నటి వల్ల ప్రజలు అనారోగ్య పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం

## భారత కమ్యూనిస్ట్ పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ బాచుపల్లి మండల ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల
- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** సమసమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 19 నుంచి 22 తేదీ వరకు నాలుగు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోమహారాజాగార్డెన్లో ఘనంగాజరగనున్నాయని,మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ బాచుపల్లిమండలకార్యదర్శిపాలబిందెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను సీపీఐ నిజాంపేట్ వార్డు కార్యక్రమం వద్ద విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని ఆయన అన్నారు. గడిచిన ఈ మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. తద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 240 సీట్లకు కట్టడి చేయడంలో విజయం సాధించామని చెప్పారు.అసంఘటిత కార్మికుల వేతనాల పెంపు కోసం సిపిఐ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. అయితే అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తునే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్నామని చెప్పారు. ఇకముందు మరింత పెద్దఎత్తున ప్రజా పోరాటాలకు సన్నద్ధం కానున్నామని, ఇందుకు మహాసభల వేదికగా కార్యచరణను రూపొందించుకోనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, దాస్తగిరి, నర్సమ్మ, భాగ్యమ్మ, పుషమ్మ, యాదమ్మ, అమృతమ్మ, లక్ష్మిమ్మ, సైదులు, కృష్ణ, వెంకన్న, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదులు




**కుత్బుల్లాపూర్- ఆగష్టు 4:(నవ భూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిల్ లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కుత్బు ల్లాపూర్ గాజుల రామరంసర్కిల్ డిప్యూటి కమిషనర్ల అధ్యక్ష తన ప్రజావాణి జరిగింది.కుత్బుల్లాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 85 లో అనుమతులు లేకుండా నిర్మాణాన్ని కూల్చి వేయాలనీ ఫిర్యాదు చేశారు.దోమల నివారణకు శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. భగత్ సింగ్ నగర్,సంజగాంధీనగర్ హెచ్ ఎఎల్ కాలనీలో వర్షం నీటి డ్రైనేలను నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజలయంలో ప్రజావాణిలో ఎస్సార్ నాయక్ నగర్ లో కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డిప్యూటీ కమిషనర్ నరసింహ గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు ఆలూరీ వెంకట శేషాచారి గత కొన్ని రోజులుగా మట్టి దిబ్బలు మరియు గడ్డి బాగా పెరిగిపోవడంతో నీళ్లు నిలిచిపోవడం వలన దోమలు పెరిగి మరియు పాములు, ఉండడంతో కాలనీ వాసులు ఎదుర్కొన్న ఇబ్బందులను కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వారిని కోరడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి




సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దోమల ఫాగింగ్ మరియు స్ప్రే సరిగా క్షేత్రస్థాయిలో జరగకపోవడం వల్ల విపరీతమైన దోమల పెరుగుతుండటం వల్ల వ్యాధులు ప్రబులుతున్నాయని దయచేసి ఈ సమస్య పట్ల చర్యలు తీసుకోవాలని ఆలూరి వెంకట శేషాచారి గుబ్బల లక్ష్మీనారాయణ కమిషనర్ గారిని కోరి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అలాగే విద్యుత్ అధికారులు చెట్ల కొమ్మలు తొలగించి కొమ్మలు అక్కడే ఉండడంతో ఎన్ని రోజులైనా తీయడం లేదని కమిషనర్ గారిని కోరగా వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడారు. వారు వెంటనే తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రజావాణి కార్య క్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## బోడుప్పల్‌ను చల్లగా చూసే బాధ్యత నాదే

- ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా బోనాలు సమర్పిస్తున్నారు
- ముగిసిన బోనాల పండుగ - 2వ రోజు ఘనంగా రంగం,భవిష్యవాణి





**మేడ్చల్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** బోడుప్పల్ ప్రజలను కంటికిరెప్పల కాపాడుకునే బాధ్యత నాదేనని,ప్రతి ఏటా నాకు మొక్కులు చెల్లించి నన్నువైభవంగాచూస్తున్నారని పిల్లపాపలనుకాపాడుకునేందుకు ఎల్లవేళలా అండగా ఉంటానని బంగారు మైసమ్మ దేవాలయం వద్ద సోమవారం నిర్వహించిన రంగం కార్యక్రమంలో భవిష్యవాణి చెప్పాడు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సీనియర్ నాయకులు,ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బల లక్ష్మారెడ్డి,నాయకులు దేవరకొండ వీరాచారి,బొమ్మకు రమేష్,మాజీ కార్పొరేటర్లు, ఆలయ కమిటి ప్రతినిధులు,కార్పొరేషన పరిధిలోని వివిధ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వర్షం దాటికి గిరినగర్‌లో ఇళ్లల్లోకి వరద నీరు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి డివిజన్ పరిధిలోని గిరినగర్ లో నేడు కురిసిన వర్షం దాటికి పలు ఇండ్లలోకి వరద మురికి నీరు చేరి బస్తీ ప్రజలు పలు ఇబ్బంది ఎదుర్కోవడమే కాకుండా ఇంట్లోఉన్న సామాన్లు దెబ్బతిన్నాయి కొన్ని ఇండ్లవారు డ్యూటీకి పోవడం ద్వారా వారి ఇండ్లలోకి కూడా పోయిన వర్షం నీరు నష్టం తెలియాల్సివుంది గతంలో గిరినగర్ లో పలుగల్లిలనుండి పెట్రో కంపని గుండా వరదనీటి కాల్వ వుండేది కంపెనీ వారు మున్సిపల్ ద్వారా చేపట్టిన పనులను నిలుపుదల చేసి తమ కంపెనీ నుండి లైను వేయనియలేదు ఈ ముంపుకు పరోక్షంగా కంపెనీ వారే బాధ్యులు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని పెట్రో కంపెనీ యాజమాన్యం తో చర్చలు జరిపి ప్రజల ఇబ్బందులను తీర్చాలని స్థానికుల ద్వారా సిపిఐ నాయకులు శ్రీనివాస్ పత్రికముఖంగాఅధికారులను డిమాండ్ చేస్తున్నాం

## తొట్టిలో ఉరేగింపులో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** ఘట్కకేసర్ మున్సిపాలిటీలో 9వ వార్డు 16వ వార్డులో తొట్టెల ఊరేగింపులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ పలుగుల మాధవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా భక్తిశ్రద్ధలతో దైవ కార్యక్రమంలో పాల్గొనాలని మంచి ఆలోచనతో ముందుకెళ్ళి నలుగురిలో మంచి పేరు సంపాదించుకోవాలని. స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని మంచి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆయనఅభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పల్లె విజయ్ గౌడ్ . బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్ పలుగుల ప్రణయ్ రెడ్డి సంపత్ . లింగస్వామి . భాను యాదవ్ .సాయి గణేష్ .సాయి వెంకట్. పవన్, శంకర్. పెద్ద ఎత్తున యూత్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు

## దాసరి రామకృష్ణ మృతికి సంతాపం

**కొత్తగూడెం ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలో కొంతకాలంగా పేయింటింగ్ పని చేస్తున్న దాసరి రామకృష్ణ ప్రమాద వశాత్తు ఆదివారం ఖమ్మం బంధువు అంత్యక్రియలకు వెళ్లి కాలువలో జారి పడి మృతి చెందాడు. సోమవారం ఖమ్మం సమీపంలోని కాలువలో మృతదేహం లభించింది. రామకృష్ణ తండ్రి ఫారెస్ట్ కార్పొరేషన్ ఆఫీసులో లక్ష్మీదేవిపల్లి ఆఫీస్ లో 30 సంవత్సరాలు డ్యూటీ చేశాడు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మానుచౌదరి







**మేడ్చల్ - నవభూమి బ్యూరో:** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మనుచౌదరిఅధికారులనుఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు 91 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గలకారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్‌లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి సాహితీ నవగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న డిప్యూటీ మేయర్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** శ్రీ అభయ ఆంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ హొమ్స్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఈరోజు ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెడిరెడ్డి సుజాత ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళల ముందు ఉంటానని పేర్కొన్నారు. అలాగే స్వామి వారి కృప ప్రజలందరిపై తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, సంబశివా రెడ్డి,శ్రీ వరసిద్ధి వినాయక మరియు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఛైర్మెన్ ప్రదీప్ తాళ్ళూరి, కమిటీ సభ్యులు సంభాశివా రావు, విజయ్, ఆనంద్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర రావు, శేషి, సంతోష్, రామోజీ రావు, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు

# కవితకు షాక్ ఇచ్చిన కోర్టు



**హైదరాబాద్, ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లును అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ వద్దకు పంపారు. ఈ బిల్లు ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు ఎదురు కాకుండా సీనియర్ న్యాయవాదుల సలహాను సైతం ఆయన స్వీకరించారు. అనంతరం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఈ బిల్లును పంపారు. అయితే ఈ బిల్లు ఆమోదం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆగస్ట్ 5వ తేదీన ధర్నా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. మరోవైపు ఈ బిల్లును ఆమోదించాలంటూ కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సోమవారం 72 గంటల దీక్షను తన అనుచరులతో కవిత చేపట్టారు. ఇవ్వలేదు. దీంతో ఆమె తన దీక్షను విరమించారు

# మేడ్చల్ జిల్లాలో దంచికొట్టిన వాన

## రహదారులు గోదారులుగా మారాయి,

## చెరువుల్లా తలపిస్తున్న రోడ్లు

## ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు




**మేడ్చల్ - ఆగష్టు 4 నవభూమి ప్రతినిధి:** మేడ్చల్ జిల్లాలో ఈ సాయంత్రం నుంచి వర్షం దించి కొట్టింది. మేడ్చల్ ,శామీపేట్, కీసర అల్వాల్, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి, కాప్రా, ఉప్పల్ నాచారం, బోడుప్పల్,మెడ్ పల్లి ఘట్ కేసర్, పరిధిలోని వర్షం భారీగా కొట్టడంతోరోడ్డులు, జలమయ్యాయి. సూరారం మెయిన్ రోడ్డు లోని మల్లారెడ్డి హాస్పిటల్ ముందు వర్షం నీరు చెరువులాతలపిస్తుంది. సూరారం నుంచి గండి మైసమ్మ వరకు ట్రాఫిక్ జామ్ కావడం వాహనదారుల ఇబ్బందులు ఇన్ని కావు, ప్రజలు మాత్రం రోడ్డు లో మీద పారుతున్న వరద ప్రజలు భయపడి పోతున్నారు.కొంపల్లి దూలపల్లి దుండిగల్, గాగ్లిపూర్ భౌరంపేట్, మల్లంపేట్, బాచ్ పల్లి సాయినగర్ నిజాంపేట్ చుట్టు ప్రక్కల కాలనీలు జలమయ్యాయి.లోతట్టు ప్రాంతాలోని ఇళ్లలోకి వర్షం రావడంతో బిక్కు మెంటు తలదాచుకున్నారు. ఎపుడు ఏమి జరుగుతుందో భయపడిపోతున్నారు.,జలమయమయ్యాయి.ఇళ ప్రజలు వాహదారులు వర్షం చూసి,వామే అంటున్నారు.వర్షం రాత్రి పడితే మాత్రం ఘోరంగా మారడం తపుద్

# మల్లారెడ్డి యూనివర్సిటీ టెక్నికల్ క్యాంపస్ ఒరియంటేషన్‌లో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి




**మేడ్చల్ - ఆగష్టు 4: నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన మల్లారెడ్డి విద్యాపిట్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ టెక్నికల్ క్యాంపస్ ఒరియన్టేషన్ డే 2025 కార్యక్రమంలో పాల్గొని నూతనంగా యూనివర్సిటీ అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థినిసీ విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం జరిగింది

# అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ వరసిద్ధి వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ హెూమ్స్ కాలనీ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ:సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ మహిళ అధ్యక్షురాలు ఇందిరా , మహిళ జనరల్ సెక్రటరీ యశోద కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 4:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33, 31 డివిజన్లలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులుతీవ్రఇబ్బందిఅవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి,లక్ష్మణ్, పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, పితాని శ్రీనివాసరావు, నరసింహారావు, రాంచందర్ నాయక్, దాల్ నాయుడు, ఆటో శ్రీను, గౌస్ బాయ్, భుజంగ రెడ్డి, రాయుడు, వెంకట్ రెడ్డి, సరితా రెడ్డి., రాధా జ్యోతి, ధనలక్ష్మి, నవ్య బేకరీ, సత్యవతి, చిరంజీవి ,ఈశ్వర్, రాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు

# బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు, నీటి సమస్య వంటి పలు సమస్యలపై వినతి పత్రం

**మేడ్చల్ - నవభూమి బ్యూరో:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్ , కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లి లోని కౌసల్య కాలనీ లో ల్యాండ్ కబ్జా గాజులరామారం లోని టిఎస్ఐఐసి ల్యాండ్స్ , దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి, డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు నీటి సమస్య వంటి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిననియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# నిషేధిత గంజాయిని పట్టుకున్న ఇల్లెందు పోలీసులు

## వాహన తనిఖీలలో రూ.22 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం



**ఇల్లెందు ఆగష్టు 4 నవభూమి ప్రతినిధి:** విశ్వాసనీయ సమాచారం మేరకు ఇల్లందు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బొజ్జయిగూడెం పంచాయతీ ఆఫీస్ దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కొత్తగూడెం వైపు నుండి ఇల్లందు వైపుకు ఒక మహేంద్ర ఎక్స్ యువి 300 కారు రిజిస్ట్రేషన్ నెంబర్ టీఎస్ 12ఇకే 3236 అపి తనిఖీ చేయగా 45.256 కేజీల నిషేధిత గంజాయి లభించింది. సుమారుగా 22,62,800 లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఇట్టి నిషేధిత గంజాయిని హరిబాబు హరి ఓం ఆర్/ వో మహాకల్, జాల్నా జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం, ఆదేశాల మేరకు ఒడిస్సా ఆలూరి కోటకు చెందిన రాము, తాతారావు వద్ద నుండి మహాకల్ జాల్నా జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం కు భద్రాచలం ఇల్లందు మీదుగా ఇట్టి గంజాయి రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి మూడు సెల్ ఫోన్స్, 45.256 కేజీల గంజాయి, మహేంద్ర ఎక్స్ యు వి 300 వారి వద్ద నుండి స్వాధీనం పరుచుకొని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి సిఐ టి.సురేష్ కు అప్పచెప్పడం జరిగింది. సి.ఐ వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పంపనైనదని తెలిపారు.

# మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాకూబ్ పాషా



**(1వపేజీ తరువాయి)**ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నందు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యంఏ. ఫారూఖ్, యాకూబ్ పాషా ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదించారు. గత కొన్నేళ్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మైనారిటీల సంక్షేమం కొరకు నిరంతర శ్రమిస్తూ, విద్యార్థులకు అండ దండగా ఉంటూ మైనారిటీ సంక్షేమానికి పాటు పడుతున్నందున పాషా సేవలను గుర్తించి, ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని యంఏ. ఫారూఖ్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన యాకూబ్ పాషా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొని ఉన్న మైనారిటీల సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ సంఘాలు, రాష్ట్ర మైనారిటీ ఉద్యోగ సంఘం టీయస్ మేసా ఆధ్వర్యంలో ఎండీ. యాకూబ్ పాషాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు ఖాజా మొయినుద్దీన్, నఫీస్ అహమద్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, నవభూమి, ఆగస్టు 4:** గర్భిణీలు బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గార్ల మండలం గోపాల పురం సర్కిల్ సూపర్ వైజర్ సంపూర్ణ కోరారు. మండలం పరిధిలోని శేరిపురం రైతు వేదిక లో సోమవారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాలను విధిగా వినియోగించుకోవాలని, శిశువు జన్మించిన నాటి నుండి బిడ్డకు ముర్రుపాలు అందించాలని, ఇందులో అపారంగా పోషకాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు